నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శనివారం 18 మే 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఆఫ్రాన్ పనుల పునర్నిర్మాణం జరిగేనా.....?

**-ఆసక్తి చూపని గుత్తేదారు**

**-యంత్రాంగంలోనూ అదే నైరాస్యం**



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రెండేళ్ల క్రితం జలాశయానికి ఉప్పెనలా వచ్చిన వరదలు ప్రాజెక్టు పరిసరాలను విధ్వంసం చేసిన విషయం విధితమే. సోమశిల ప్రాజెక్ట్ నట్టి నడిబొడ్డున ఉన్న సోమేశ్వర ఆలయంతో పాటు గేట్ల ముంగిట ఉన్న ఆఫ్రాన్ ప్రాంతాన్ని వరద కోతకు గురిచేసింది. అతి ప్రాచీనమైన ఆలయ ముఖద్వారం ప్రహరీ గోడలు కొట్టుకొని పోగా, ఆఫ్రాన్ ప్రాంతంలో పెద్ద గోతులు పడ్డాయి. జరిగిన నష్టాన్ని ఇంజనీరింగ్ అధికారులతో పాటు, అప్పటి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి పరిశీలించారు. జలాశయ పరిసర ప్రాంతాల పునర్నిర్మాణం కోసం అధికారులు 110 కోట్ల రూపాయల పనులకు ప్రతిపాదనలు చేశారు. అయితే రివర్స్ టెండరింగ్ ప్రక్రియ ద్వారా ఆ మొత్తాన్ని 99 కోట్లకు కుదించడం జరిగింది.నిర్మాణ పనులను చేజిక్కించుకున్న శ్రీ సాయి కన్స్ట్రక్షన్ మిషనరీ స్థాపన, క్యాంపు ఏర్పాటు నేపథ్యంలో కొంత కాలయాపన జరిగింది. 2022 మార్చి మాసంలో సదరు గుత్తేదారు పనులను ప్రారంభించారు. అయితే పనుల నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉండడంతో నాణ్యత విషయంలో కాంట్రాక్టర్ తనదైన శైలిని ప్రదర్శించారు. జలాశయ భద్రత దృష్ట్యా నియంత్రణతో కూడిన బ్లాస్టింగ్ పనులను చేపట్టాల్సి ఉండగా హెవీ బ్లాస్టింగ్ పనులను చేపట్టారు.ఈ విషయంపై అప్పట్లో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి అక్కడి సూపర్వైజర్లను ఇదేం అని నిలదీసిన సందర్భాలు ఉన్నాయి. అయినా తమ పని తమదే అన్నట్లు కన్స్ట్రక్షన్ సంస్థ ఏ అధికారి సూచనలను పట్టించుకున్న దాఖలాలే లేవు. పైపెచ్చు పదేపదే తమ పనులకు విఘాతం కల్పించరాదని హెచ్చరించిన స్థాయికి వెళ్లారంటే వారిరువురి మధ్య ఉన్న ఒప్పందం ఏ స్థాయిలో అర్థం చేసుకోవచ్చు.పునర్నిర్మాణ పనుల్లో ముఖ్యంగా ప్రాజెక్టు డైవర్షన్ కెనాల్ లోని దెబ్బతిన్న వాల్ ను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాల్సి ఉంది. పెన్నా డెల్టాకు డైవర్షన్ కెనాల్ నుంచి నీటి విడుదలను సక్రమంగా చేపట్టాలంటే వాల్ నిర్మాణం జరగాల్సి ఉంది. సుమారు 72 మీటర్ల పొడవున గోడ నిర్మించాలి. అయితే సదరు కాంట్రాక్టర్ ఆ పనులను పక్కనపెట్టి ఆఫ్రాన్ ప్రాంతంలో దెబ్బతిన్నచోట మాస్ కాంక్రీట్ పనులకే శ్రీకారం చుట్టాడు. ఈ నేపథ్యంలో ప్రాముఖ్యత పనుల పురోగతి కుంటుపడింది. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో పనులు ప్రారంభించిన నాటినుండి వర్షాకాల సీజన్ వచ్చేలోగా 50 శాతం పనులు పూర్తి చేస్తామని, అయ్యేలా చూస్తామని అటు కాంట్రాక్టర్ ఇటు అధికారులు ముక్తకంఠంతో వాగ్దానాలు కురిపించి ఉన్నారు. అయితే పనులు ఆగిన నాటికి కనీసం 40 శాతం కూడా పూర్తికాని పరిస్థితి. పనుల పురోగతిలో గుత్తేదారు ఆలక్ష్యంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం నిధుల మంజూరులో ఆలస్యం, నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. చేసిన పనులకు రావలసిన 22 కోట్ల రూపాయల బకాయిలకై కాంట్రాక్టర్ ఏకంగా కోరుకునే ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ తరహాలో బిల్లులు పొందిన కాంట్రాక్టర్ మరల పనులను చేపట్టేందుకు సుముఖంగా లేదు అన్న విషయం స్పష్టం అవుతుంది. అయితే అధికారులు మాత్రం మరల వారు పనులను తిరిగి చేపడతారని చెప్పుతూ ఉండటం విశేషం.పనులు నిలిపి నేటికీ రెండు సంవత్సరాలు అయింది. అయితే కాంట్రాక్టర్ యొక్క ఛాయలు ఒక్కింతైనా కానరాని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రాబోవు కొత్త ప్రభుత్వం సోమశిల ప్రాజెక్టు పైన దృష్టి సాధిస్తుందా అని జిల్లా రైతాంగం ఎదురు తెన్నులు చూడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.

## కూటమిదే ఘనవిజయం.

**-జగన్, సజ్జలకు ఊడిగం చేస్తున్న కొందరు అధికారులు**

**-సర్వే సంస్థతో తీసుకున్న సెల్ఫీ జగన్ కు చివరి సెల్ఫీ.**

**- జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ఇక ముగింపు.**

**-ఆత్మకూరులో మేకపాటి దౌర్జన్యాలు, అక్రమాలు అడ్డుకున్నాం.**

**-మాజీ మంత్రి ఆనం రామాయణ రెడ్డి.**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కొంతమంది అధికారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కి ఊడిగం చేస్తున్నాన ని మాజీ మంత్రి, ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు.నగరంలోని సంతపేట ఆయన నివాసంలో ఆనం వివేకానంద రెడ్డి సభ మందిరం నందు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార యంత్రాంగం ఇంతగా దిగజారాలసిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ లు అధికారులు సస్పెన్షన్ కు గురి కావడం జరిగిందని, దేశ చరిత్రలో ఎంతమంది సస్పెండ్ గురి కావడం ఇదే తొలిసారి అన్నారు. వైసిపి పార్టీ శ్రేణులు ఎన్నికల తర్వాత కూడా దాడులకు తెగబడుతున్నారని, తమకు ఓటు వేయలేదని రాష్ట్రంలో అనేకచోట్ల విధ్వంసానికి పాల్పడ్డారనరు. ఆత్మకూరులోని మర్రిపాడు మండలంలో మేకపాటి కుటుంబకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యంగా మర్రిపాడు మండలంలోని ఒకటి నుంచి పది బూతులకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం సరైన బందోబస్తు ఏర్పాటు చేయలేదన్నారు, నాటు బాంబుల సాంస్కృతి కలిగిన మర్రిపాడు మండలంలో కేవలం ఒక ఎన్ సిసి క్యాడేట్, మహిళా కానిస్టేబుల్ను మాత్రమే భద్రతాపరంగా విధులు కేటాయించారని ఈ విషయాన్ని తాము గుంటూరు రేంజ్ ఐజి దృష్టికి తీసుక వెళ్ళామన్నారు. అదేవిధంగా మేకపాటి రాజమోహన్ రెడ్డి సతీమణి సైతం ఒక పోలింగ్ బూత్ లో నిబంధనలకు విరుద్ధంగా తిష్ట వేసి ఓటర్లను ప్రభావితం చేసిందన్నారు. మరిపాడు మండలంలో అన్ని బూతులకు సంబంధించి తమ ఏజెంట్లను అప్రమత్తం చేసి సుమారు రెండు నుంచి మూడు వేల దొంగ ఓట్లు పడకుండా అరికట్టామన్నారు, ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆత్మకూరులో విజయం తమనే వరిస్తుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తనకు పని చేసిన సర్వే టీం తో సెల్ఫీ తీసుకున్నారని అదే ఆయన చివరి సెల్ఫీగా మారనుందని, ఇప్పటికే జగన్ యూకే దేశం కి పయనమయ్యారని ఆయన ఎప్పుడు వస్తారో కూడా తెలియదని ఆనం వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. టిడిపి నెల్లూర్ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ముగింపు పడిందని జూన్ 4న వెలువడే ఫలితాలలో విజయ డంకా మోగిస్తామని ఆత్మకూరులో పసుపు జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామి రెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి, పుట్ట బ్రహ్మానందరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆనం శుభకర్ రెడ్డి, ఆనం కైవల్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు



**- ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**

**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**పర్యావరణ పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేస్తున్నామని, అందులో భాగంగా కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ. ఏ.యస్., ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు. డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట ప్రాంతంలోని పలు దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. వివిధ దుకాణాల నుంచి రెండు టన్నుల నిషేధిత ప్లాస్టిక్ ను జప్తు చేసుకుని దుకాణాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్ లో సమాచారం అందించాలని కోరారు. కాలుష్యకారకమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్క వినియోగదారుడూ బాధ్యతగా వ్యవహరిస్తూ, వస్తువులను తెచ్చుకునేందుకు తమ వెంట జౌళి, నార, గుడ్డ సంచులను మాత్రమే ఉంచుకోవాలని డాక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

## రికార్డులు కొల్లగొడుతున్న ఏపీ ఎన్నికలు..

## -నెల్లూరులోఎన్నడూ లేనిస్థాయిలో బెట్టింగ్.. ఆ సీట్లపై రూ.కోట్లల్లోనే!




**నెల్లూరు పొలిటికల్ న్యూస్ మే 17:**ఏపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఇప్పటికే బెట్టింగ్ మొదలైపోయింది. క్రికెట్ నుంచి కబడ్డీ దాకా ప్రతిదానిపైనా బెట్టింగ్ కాసే.. మన బెట్టింగ్ బంగార్రాజులు ఏపీ ఎన్నికలపైనా కోట్ల కొద్దీ పందేలు కాస్తున్నారు. ఏపీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది.. ఏ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుందనే దాని నుంచి మొదలుకుని.. సీట్ల సంఖ్య వరకూ ప్రతి అంశంపైనా బుకీలు పందేలు కాస్తున్నారు. ఏపీ ఎన్నికలపై నెల్లూరు లో బాగా బెట్టింగ్ నడుస్తోంది. ప్రధాన నేతల పనితీరు, పార్టీలకు సీట్ల లెక్కలపై పెద్దఎత్తున బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.ఏపీ ఎన్నికలకు సంబంధించి ముఖ్యంగా నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ వంటి నియోజకవర్గాలపై భారీగా బెట్టింగ్ నడుస్తున్నట్లు టాక్. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నారాయణ బరిలో ఉన్నారు. అలాగే నెల్లూరు రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోటీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గాలపై బుకీలు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ నియోజకవర్గాలలో మెజారిటీపై బెట్టింగ్ భారీగా నడుస్తున్నట్లు సమాచారం. లక్ష నుంచి 50 లక్షల వరకూ పందేలు కాస్తున్నట్లు టాక్. విజయ్ సాయి రెడ్డి పోటీచేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి పైనా భారీగా పందేలు జరుగుతున్నాయి. తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పైన సుమారుగా రూ.10 కోట్ల వరకూ బెట్టింగ్ జరిగినట్లు అంచనా. కౌంటింగ్ రోజు నాటికి ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.బుకీలు, ఆ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికల కంటే 2024 ఎన్నికలకే బెట్టింగ్ ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిసింది. ఈ ఎన్నికల్లో విజయం కోసం వైసీపీ, టీడీపీ హోరాహోరీగా తలపడుతున్నాయి. పోలింగ్ తేదీవరకూ ప్రచారాన్ని సైతం పోటాపోటీగా నిర్వహించాయి. దీంతో ఏ పార్టీ గెలుస్తుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఏఎస్‌పేట క్రాస్‌రోడ్ వద్ద షెల్టరు నిర్మించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు సమీపంలోని ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డు వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని జనాలు పదేపదే కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఏఎస్‌పేటలో శ్రీశ్రీశ్రీ ఖాజా రహమతుల్లానాయబ్‌రసూల్ దర్గా ఉండడంతో ప్రముఖ యాత్రాకేంద్రంగా ఉంటూ ప్రతి శుక్రవారం వందలాదిగా ఏడాదికొకదపా జరిగే గ్నంధమహోత్సవం సందర్భంగా లక్షలాది మంది ప్రయాణీకులు విచ్చేస్తుంటారు. అదీగాక మండలకేంద్రం కావడంతో గ్రామాల నుండి పలువురు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అది కూడలి కావడంతో బస్సులు మారే ప్రయాణీకులు అక్కడ వేచి ఉండేందుకు బస్‌షెల్టరు అత్యంతావశ్యకం కాగా పదేపదే ప్రయాణీకులు కోరుతూనే ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ,మండలకేంద్రమైన ఏఎస్‌పేటకు రాకపోకలు సాగించే ప్రయాణీకుల కోసం ఒక బస్‌షెల్టరు నిర్మించేందుకు ప్రాధాన్యతా క్రమంలో సంబంధిత అధికారులు స్పందించాలని, చర్యలు తీసుకోవాలని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు కోరుకుంటున్నారు.

## పాతికేళ్ళ కళామతల్లిసేవలో ఆత్మకూరు శ్రీరామానాట్యమండలి













**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** కళాభిమానులుగా, కళాపోషకులుగా, వృత్తికళాకారుల ప్రోత్సాహకులుగా గత రెండున్నర దశాబ్దాలుగా ఆత్మకూరు శ్రీరామానాట్యమండలి కళాకారులు కళామతల్లికి సేవలందిస్తూ 205నాటక ప్రదర్శనలిచ్చి నాటినుండి నేటి వరకు కళాకారుల సంక్షేమానికి విశేషంగా కృషిచేస్తూ కొనసాగుతున్నారు. రంగస్థలానికి ఆదరణ తగ్గుతున్న తరుణంలో వారివంతుగా ప్రయాసలతో ఆటుపోట్లుతో రంగస్థల గతవైభవానికి తమవంతుగా శ్రీరామా నాట్యమండలి కళాకారులు అవిరళ కృషి చేస్తూనే ఉన్నారు. ఆత్మకూరు, డిసిపల్లి, వీర్లగుడిపాడు, కరటంపాడు, మహిమలూరులకు చెందిన కళలపట్ల ఆసక్తి, అభిరుచి కలిగిన రంగస్థలంపై మక్కువ కలిగిన మిత్రబృందం శ్రీరామా నాట్యమండలి అనే కళాసంస్థను స్థాపించి రిజిస్టర్ కూడా చేయించారు. కళాభిమానంతో నాటకాలను తిలకిస్తుండే సోమా వెంకటసుబ్బాయ్య(జర్నలిస్ట్), గవిని సత్యంబాబు, పి.చాంద్‌బాషా, ఎస్.వి.రత్నంబాబు, చిల్లకూరు కృష్ణారెడ్డి, చిట్టమూరు గోపాల్‌రెడ్డి, ఎం.గౌరీశంకర్, పి.రమేష్‌మోహన్‌బాబు, ప్రముఖ హార్మోనిస్ట్ డి.వి.మాధవరావు, మైక్‌అండ్ లైటింగ్ నిర్వాహకుడు, కళాకారుడు దేవరపాటి చిన్నా, తబలిస్ట్ ఆర్.గురవయ్య, కళాకారుడు దేవరపాటి చిన్నబాబు తదితరులు శ్రీరామానాట్యమండలి స్థాపించి అనేక ప్రదర్శనలిస్తూ కళాకారులయ్యారు. సోమా వెంకటసుబ్బయ్య అధ్యక్షుడుగా, గవిని సత్యంబాబు ప్రధానకార్యదర్శిగా చాంద్‌బాషా, కృష్ణారెడ్డిలు ఉపాధ్యక్షులుగా, రమేష్‌మోహన్‌బాబు, గోపాల్‌రెడ్డి సంయుక్తకార్యదర్శులుగా, గౌరీశంకర్ కోశాధికారిగా, చిన్నా, గురవయ్య, చిన్నబాబు, మాధవరావులు కార్యవర్గసభ్యులుగా కమిటీ ఏర్పాటుకాగా నెల్లూరుకు చెందిన రేబాల శ్రీలక్ష్మి, సింగరాయకొండకు చెందిన పద్మ, ఝాన్సీ, నువ్వురుపాడుకు చెందిన రమణశ్రీ,లు అసోసియేట్ మెంబర్స్‌గా వ్యవహరించేవారు. మాధవరావు, వనపర్తి ఆంజనేయులు, కొమార శ్రీహరి, తదితరులు సంగీతం సమకూరుస్తుంటారు. గురవయ్య తబలా, చిన్నా మైక్,లైటింగ్ సమకూరుస్తుంటారు.శ్రీరామా నాట్యమండలి కళాకారులు భక్తచింతామణి, సత్యహరిశ్చంద్ర, బాలనాగమ్మ, సీతారామకళ్యాణం, గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయయుద్ధం తదితర నాటకాల్లో వారు తర్ఫీదు పొంది నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, మర్రిపాడు, సంగం, పొదలకూరు, ఏఎస్‌పేట, వింజమూరు, బుచ్చిరెడ్డిపాళెం, దగదర్తి, తదితర మండలాల్లోని అనేక గ్రామాల్లో ప్రదర్శనలిచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన దుత్తలూరు మండలం నర్రవాడ, వెంకటాచలం మండలం గొలగమూడి, రాపూరు మండలం పెంచలకోన, చిత్తూరు జిల్లా కాణిపాకం తదితర చోట్ల వారు ప్రదర్శినలిచ్చారు. ఈ నాట్యమండలిలో హాస్యరస పాత్రల్లో గౌరీశంకర్ నటిస్తూ చింతామణిలో శ్రీహరి అనే స్త్రాపాత్రకు జీవం పోస్తుంటారు. హరిశ్చంద్రుడు, కార్యవర్ధి, అర్జునుడు, శ్రీకృష్ణుడు, శ్రీరాముడు పాత్రల్లో సత్యంబాబు రాణిస్తుండగా సుబ్బిశెట్టి, మాయలఫకీర్, విశ్వామిత్ర,కాలకౌసిక పాత్రలను చాంద్‌బాషా, నక్షత్రక, దామోదర, అర్జున,బాలవర్ధి పాత్రల్లో కృష్ణారెడ్డి, హరిశ్చంద్ర, బాలవర్ధి, బిళ్వమంగళుడు పాత్రల్లో సోమా వెంకటసుబ్బయ్య, మాయలఫకీరు, సుబ్బిశెట్టి, వీరబాహుడు పాత్రల్లో రత్నంబాబు, మాయలఫకీరు,హరిశ్చంద్ర పాత్రల్లో రమేష్‌మోహన్‌బాబు నటిస్తూ 205 ప్రదర్శనలిచ్చారు. వీరంతా కళాభిమానంతో కళామతల్లిసేవచేస్తూనే అనేక మంది కళాకారులకు ఇంటినివేశనస్థలాలు, ఇళ్ళు మంజూరు చేయించడంతోపాడు 172మంది వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయించారు. వందలాది మందికి గుర్తింపుకార్డులు మంజూరు చేయించారు. కాగా ప్రభుత్వ పరంగా ఎలాంటి సహకారం, ప్రోత్సాహం లేదని, చింతామణి నాటకాన్ని నిషేదించారని, ఒక ఇంట్లో రెండు పెన్షన్లు అంటూ ఒక్కో కళాకారుడి పెన్షన్‌లను రద్దచేశారని వారు ఆవేదనతో పేర్కొంటున్నారు. కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొంటున్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఓట్ల లెక్కింపు అన్ని విధాల సన్నద్ధం కావాలి

### .. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్







**నెల్లూరు (మేజర్ న్యూస్)**ఓట్ల లెక్కింపు కు అన్ని విధాల సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకోవాలని, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి చెక్ పోస్టుల వద్ద టీం లను కొనసాగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూముల వద్ద సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉంచాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల భద్ర పరిచే టప్పుడు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉండే విధంగా చూడాలన్నారు. ఈనెల 28 లోగా కౌంటింగ్ ఏజెంట్లు పేర్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్వోలకు తెలియజేయాలని, ఈ సమాచారాన్ని రాజకీయ పార్టీలకు సత్వరమే తెలపాలన్నారు. ప్రియదర్శిని కళాశాలలో స్ట్రాంగ్ రూముల వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేశామని, అక్కడ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా రోజూ పరిశీలించు కోవచ్చున్నారు. ఎన్నికల అనంతరం ఎలాంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చోట పికెటింగ్ ఏర్పాటు చేయా లన్నారు. ఈ సమావేశంలో %=ా% లు,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

# సమాజాన్ని పతనం చేస్తున్న బెల్ట్ షాపులు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** సమాజాన్ని ఆర్థికంగా పతనం చేస్తున్న మద్యం బెల్టు షాపులు తక్షణం తొలగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతో ఉంది. 2019 ఎన్నికల్లో దశలవారీగా మద్య నిషేధం చేస్తానని చెప్పిన ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మేనిఫెస్టో ద్వారా నవరత్నాల పథకాల్లో ఒకటిగా చేర్చి రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చింది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సంవత్సరం మాత్రమే ప్రభుత్వ వైన్ షాపులను తగ్గించి గుడ్డిలో మెల్ల ల ప్రభుత్వం చేతులు దులుపుకుంది. సంపూర్ణ మద్యపాన నిషేధం సాధ్యం కాకపోయినా బెల్ట్ షాపుల నైనా తొలగిస్తే బాగుండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం షాపుల అమ్మకం సమయాలను క్రమబద్ధీకరణ చేయడం ద్వారా కనీసం మద్యం నియంత్రణ చేసే అవకాశం ఉన్న ప్రభుత్వం ఎందుకు గుర్తించలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ఒక్కో గ్రామానికి అరడజను దాకా అధికారిక మద్యం షాపులు నడుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఒకటి రెండు మినహాయిస్తే కూలీ నాలి చేసుకునేవారు ముఖ్యంగా 18 సంవత్సరాలు లోపు పిల్లలతో సహా కొందరు మహిళలు కూడా మద్య మహమ్మారికి బానిసలుగా మారిపోతున్నారు. ఈ మద్యనికి బానిసలు అయిన వారు అనారోగ్యం పాలై ఆస్పత్రుల చుట్టూ తిరగడం ద్వారా ఆర్థికంగా కోలుకోలేక ప్రతి గ్రామంలో ఉన్న పేద కుటుంబాలు పతనం అవుతున్నాయి. రాష్ట్రంలో జరిగే అనైతిక సంఘటనలు ఈమధ్య మహమ్మారి ఒక కారణం అవుతున్నది. పట్టమని 30 సంవత్సరాలు నిలకుండానే మద్యానికి బానిసలైన యువత మరణిస్తున్నారు. దీంతో చిన్న వయసులోనే కొందరు యువతులు ఒంటరి మహిళలుగా మారటంతో అర్ధాంతరంగా కుటుంబ భారం వారి నెత్తిన పడుతున్నది. ప్రస్తుత గణాంకాలను పరిశీలిస్తే మద్యం మహమ్మారి ఎంత దారుణంగా కుటుంబాలను చింద్రం చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో అనేక పేద కుటుంబాలు ఈమధ్యం మూలంగా సరైన ఆహారం కూడా తినలేని పరిస్థితుల్లో ఉన్నారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం అందుబాటులో ఉండడం వల్లే ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం షాపులు, నిర్వహిస్తున్న పాలకులు, మద్యం మానడం కోసం కౌన్సిలింగ్ సెంటర్లు మద్యం డి– ఎడిక్ట్ కేంద్రాలు కూడా రాష్ట్రం ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజల్లో అసహనం కలిగిస్తుంది. ఇకపోతే మధ్యాహ్నం కి బానిసలైన యువత యువత మద్యం మత్తు చాలక గంజాయి, డ్రగ్స్అలవాటు పడుతున్నారు. ఈ డ్రగ్స్ మహమ్మారి మేజర్ సిటిజనులను దాటి గౌరవప్రదమైన కళాశాలలు, పాఠశాలల ముగించుటకు విచ్చలవిడిగా వచ్చేసాయి. ఫలితంగా భవిష్యత్తు తరం కూడా మత్తు బానిసలుగా మారి, సమాజంలో విలువలు సైతం పతనం వైపు ప్రయాణం చేస్తున్నట్లు మన కళ్ళకు సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే నిషేధిత గుట్కా యదేచ్ఛగా అమ్మకం జరుగుతున్నాయి. ఇవన్నీ గత పాలకులకు తెలియక కాదు ఆయా వ్యాపారులు తమ నాయకుల కనుసన్నల్లో జరుగుతుందని పలువురు విశ్లేషణకు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ నిరోధించాల్సిన అధికారగనం చూస్తూ ఉండిపోవడమే కాక ఆ మత్తు పదార్థాల అవినీతి రొంపిలో పీక లోతు పోయిందని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే మద్యం నియంత్రణకు ఏర్పడిన ఎక్సైజ్ శాఖ పనితీరు అందుకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు మరింత విస్తృతపరిచే శాఖగా మారిందన్న ఆరోపణలు కూడా ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. అయితే బెల్ట్ షాపుల నిరోధించాల్సిన బాధ్యత ప్రతి మండలంలో ఉన్న రెవెన్యూ పోలీస్ ప్రజాప్రతినిధులకు కూడా బాధ్యత ఉన్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే బెల్ షాపులు ముగించడంలో ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాల్సిన బాధ్యత ప్రజలపై కూడా ఎంత ఉందని గుర్తించినప్పుడే ఇలాంటివి ప్రజలే అరికట్టవచ్చు.

## ఊహల పల్లకిలో ద్వితీయ శ్రేణి నాయకులు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం విరామం తీసుకుంటూ మండలంలో ఏ ఏ గ్రామాల్లో ఎంత పోలింగ్ జరిగింది. మన ఓట్లు ఎన్ని అవతలి వారి ఓట్లు ఎన్ని అనే లెక్క చారంతో వేసుకుంటూ ఊహల పల్లకిలో సాగుతున్నారు. ఇప్పటివరకు సమగ్రంగా ఇంత మెజార్టీ తమకు వస్తుందంటూ మండల నాయకులు చెప్పలేకపోతున్నారు. గ్రామాలలో ఓటర్లకు అందించిన తాయిలాలు ఎంత మాత్రం పని చేస్తాయో తెలియక నియోజకవర్గస్థాయి నాయకులకు, అభ్యర్థులకు ఏమి సమాధానం చెప్పాలో తెలియక తమలో తాము సర్ది చెప్పుకుంటూ లెక్కలు వేస్తున్నారు. ఫలితాల విడుదల రెండు వారాలకు పైగానే ఉండటంతో టెన్షన్ తో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. దీనికి తోడు పోలింగ్ రోజు అల్లర్లకు, ఘర్షణలకు అండగా నిలిచిన నాయకుల పైన కేసులు నమోదు చేస్తున్నడంతో కొంత ఆందోళనకు గురిచేస్తుంది. మంటలమంతా ప్రశాంతంగా జరిగినప్పటికీ కొన్ని గ్రామాలలో ఘర్షణలు జరగడంతో ప్రశాంతమైన మండలంగా గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నాలు చేసిన అధికారులు సంఘటనలు గండి కొట్టినట్లు అయింది. జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాల వరకు తమకు ఆందోళన తప్పదని నాయకులు అంటున్నారు. కొంతమంది మండల నాయకులు పాత్రికేయులకు ఫోన్లు చేస్తూ పోలింగ్ సరళిని విశ్లేషిస్తూ తమ పార్టీ పట్టు, ఓటింగ్ మెజార్టీ పై అడిగి తెలుసుకుంటున్నారు

## రామచంద్రపురంలో ప్రబలిన అతిసార.

### - ఐదు మందికి విరోచనాలు,వాంతులు.

### - గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు.





**విడవలూరు మేజర్ న్యూస్.**మండలంలోని దంపూర్ పంచాయతీ పరిధిలో ఉన్న రామచంద్రపురం గిరిజన కాలనీలో అతిసార వ్యాధి ప్రబలింది ఈ కారణంగా కాలనీకి చెందిన ఐదు మందికి గత రెండు రోజుల నుంచి తీవ్ర విరోచనాలు వాంతులు కావడంతో స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు ఈ విషయం తెలుసుకున్న రామతీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అమర్నాథ్ రెడ్డి కాలనీలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు బాధితులకు చికిత్స అందించడంతోపాటు కొత్తగా బాధ్యతలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు ముఖ్యంగా తాగునీటి వలనే అతిసార వ్యాధి ప్రబలనట్టు స్థానికులు తెలపడంతో స్థానిక సర్పంచి సురేంద్ర రెడ్డి ట్యాంకుల సహాయంతో కాలనీవాసులకు తాగునీటిని అందించే చర్యలు చేపట్టారు అలాగే గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలనకు చర్యలు తీసుకోవడంతో పాటు అతిసార వ్యాధికి కలిగిన లక్షణాలపై స్థానికులకు అవగాహన కలిగించటం జరిగింది ముఖ్యంగా బాధితులు కోరుకునేంతవరకు గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు స్థానికులకు అవగాహన కలిగిస్తున్నామని వైద్యులు అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

## ఏఎస్‌పేట క్రాస్‌రోడ్ వద్ద షెల్టరు నిర్మించాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరుముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు సమీపంలోని ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డు వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని జనాలు పదేపదే కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఏఎస్‌పేటలో శ్రీశ్రీశ్రీ ఖాజారహమతుల్లానాయబ్‌రసూల్ దర్గా ఉండడంతో ప్రముఖ యాత్రాకేంద్రంగా ఉంటూ ప్రతి శుక్రవారం వందలాదిగా ఏడాదికొకదపా జరిగే గంధమహోత్సవం సందర్భంగా లక్షలాది మంది ప్రయాణీకులు విచ్చేస్తుంటారు. అదీగాక మండలకేంద్రం కావడంతో గ్రామాల నుండి పలువురు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అది కూడలి కావడంతో బస్సులు మారే ప్రయాణీకులు అక్కడ వేచి ఉండేందుకు బస్‌షెల్టరు అత్యంతావశ్యకం కాగా పదేపదే ప్రయాణీకులు కోరుతూనే ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ,మండలకేంద్రమైన ఏఎస్‌పేటకు రాకపోకలు సాగించే ప్రయాణీకుల కోసం ఒక బస్‌షెల్టరు నిర్మించేందుకు ప్రాధాన్యతాక్రమంలో సంబంధిత అధికారులు స్పందించాలని, చర్యలు తీసుకోవాలని వివిద ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు కోరుకుంటున్నారు.

## ఎన్డీఏ కూటమిదే ఘనవిజయం.

### - పోతురాజు టోనీ బాబు వెల్లడి



**నెల్లూరు ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి దే విజయమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు టోనీ బాబు వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 29 నుండి పవన్ కళ్యాణ్ అభిమానులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఎన్ డి ఏ కూటమికి ఓట్లు వేసే విధంగా కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి,అభిమానులకు వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ పై అభిమానం తో దూర ప్రాంతాల నుండి వచ్చి ఓటు వేసిన వారికి ధన్యవాదములు తెలిపారు. పవన్ కళ్యాణ్ అభిమానులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో 13 జిల్లాల్లో కూటమికి కచ్చితంగా 110 స్థానాలలో విజయం సాధిస్తుందన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ 50 నుంచి 70 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. ఈ సమావేశం లో జనసేన సీనియర్ నాయకులు పోతురాజు టోనీ బాబు, ఎస్.కె షానవాజ్, చెరుకూరు సుబ్బు, శ్రావణ్, షఫీహోరన్,కర తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి నియోజకవర్గంలో మా పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశాలు ఉన్నాయంటూ ఇరు పార్టీ నాయకుల పందాల జోరు

### -మండల ఎన్నికల ఫలితాలపై బెట్టింగుల జోరు

### -గ్రామ పంచాయతీలలో మెజార్టీ ల పై అదే తంతు

**కలువాయ మేజర్ న్యూస్** సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. ఏప్రిల్ నాలుగవ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుంది. ఈ మధ్యలోనే ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు మెజార్టీలపై నాయకులకు టెన్షన్ మొదలైంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు, ఓటములపై జోరుగానే చర్చలు జరుగుతున్నాయి. ఉమ్మడి అభ్యర్థి అయిన కురుగొండ రామకృష్ణ, వైసీపీ అభ్యర్థి నీదురామల్లి రామ కుమార్ రెడ్డి గెలుపు మెజార్టీలపై జోరుగా పందాలు వేస్తున్నారు. మా పార్టీ గెలుస్తుందని మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెరగడంతో మాకు అనుకూలంగా ఉంటాయని ఇరు పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే కలువాయి మండల నాయకులు పార్టీ సానుభూతిపరులు మండల మెజార్టీ పై బెట్టింగులు కాస్తున్నారు. మండలంలో ఉన్న 20 పంచాయతీలపై విద్యార్థులపై జోరుగా పంద్యాలు కాస్తున్నారు.

## వి ఎస్ యు కళాశాల ప్రిన్సిపల్ ను శాలువాలతో సత్కరించిన సిబ్బంది.



**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్ మే 17:**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య సి. హెచ్ విజయ ని వారి చాంబర్ నందు బోధన , బోధనాథర సిబ్బంది కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉపకులపతి ఆచార్య జీ.ఎం సుందరవల్లి ప్రిన్సిపల్ గా ఇచ్చిన అవకాశానికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. న్యాక్ ఏ గ్రేడును దృష్టిలో ఉంచుకొని మనమందరం కలిసికట్టుగా పని చేసి విశ్వవిద్యాలయ భవిష్యత్తు మరెన్నో ఉన్నతమైన కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని కోరారు.

# శిధిలభవనాల్లో కార్యాలయాలు





### -నిలిచిపోయిన నూతనభవనాలపనులు

### -దశాబ్ధందాటినా మోక్షంలేని భవనాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఎందరెంతగా అరిచిగీపెట్టినా, పలుకార్యాలయాలు శిధిలభవనాల్లో కాలంగడుపుతున్నా దశాబ్దాలతరబడి నూతన భవనాల నిర్మాణపనులకు మోక్షం లభించడంలేదు. ఆత్మకూరులో వివిద ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం పూర్తయ్యేనా, కార్యాలయాలు శిధిలభవనాలకు పరిమితమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన సబ్‌ట్రెజరీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించడంతో వారికి శిధిలభవనబెడద తప్పింది. అయితే అంతకన్నా కొన్నేళ్ళ ముందుగా ప్రారంభమైన ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణాలు మాత్రం పూర్తికాలేదు. ఆకాశం మేఘావృతమైతే పలు కార్యాలయాల శిధిలావస్థతో ఆయా అధికారులు, ఉద్యోగులు ఆందోళనచెందే పరిస్థితి ఏర్పడుతోంది. వర్షం కురిస్తే అధికారులు, సిబ్బంది ఆందోళనచెందుతుంటారు. వర్షం సమయంలో ఈకార్యాలయాల్లో వర్షం కురుస్తుందేమో, రికార్డులు తడిసిపోతాయేమో, కప్పులు కూలే పరిస్థితి ఏర్పడుతుందేమో అంటూ వారంతా బిక్కుబిక్కుమంటూ కాలంగడుపుతుంటారు. ఆత్మకూరులో ఎంతగా ప్రజలు అరిచిగీపెట్టినా పలు ప్రభుత్వ కార్యాలయాలు శిధిలభవనాలకే పరిమితమై అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతుండడంతోపాటు విలువైన రికార్డులను భద్రం చేయడంలో ఆందోళనకు గురవుతున్నారు. ఒకటికాదు, రెండుకాదు దశాబ్దాలతరబడి ఈకార్యాలయాల పట్ల ఉన్నతాధికారులు, పాలకులు అంతులేని నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్త భవనాలు నిర్మాణపనులు ప్రారంభించినా పూర్తికాకుండా ఏళ్ళతరబడి తీవ్ర జాప్యం జరుగుతున్నా తగిన చర్యలు కానరావడం లేదు. ప్రాధాన్యతాంశాలను విస్మరిస్తున్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఆకాశం మేఘావృతమైతే ఆత్మకూరు మండల రెవిన్యూకార్యాలయ సిబ్బందికి ఇబ్బందిగా మారుతుంది. నాలుగు చినుకులు పడినా భవనంలోపలికి ఉరుస్తుందని, రికార్డులు తడిసిపోతాయని వారికి అంతులేని బెంగగా ఉంటుంది. బ్రిటిష్ హాయంలో నిర్మించిన భవనంలో గతంలో నియోజకవర్గ స్థాయి తహశిల్దారు కార్యాలయం ఏర్పాటు చేసి కొనసాగించారు. అనంతరం మండల రెవిన్యూ కార్యాలయంగా కొనసాగుతుంది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా ఈ కార్యాలయం కొనసాగుతుండగా అనేక రికార్డులు నాటినుండి నిలువ ఉన్నాయ. ఎక్కువ కాలంగా ఉన్న ఆ రికార్డులు ఏమాత్రం తడిస్తే పనికిరావు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలు శిధిలావస్థలో ఉండగా ఆర్డీవో కార్యాలయం అరాకొరా వసతులతో మండల పరిషత్ పాత కార్యాలయ భవనంలో కొనసాగుతోంది.ఈ భవనాల పైభాగంగా అప్పట్లో కళ్ళికోట పెంకులతో నిర్మించారు. సిమెంటుకు బదులు ఇసుక,సున్నం,బెల్లంతో తయారుచేసిన మాల్‌తో శ్లాబ్‌ను నిర్మించారు. నాటి నాణ్యత భేష్ కాబట్టే ఇంతకాలంగా ఈ భవనాలు పధిలంగా ఉన్నాయి. అయితే పైభాగం దెబ్బతిని వర్షం కురిస్తే లోపలే నీరు పడి రికార్డులు తడిసిముద్దయ్యే పరిస్థితిగా ఉంది. ఈప్రాంగణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌ట్రెజరీ కార్యాలయం కూడా ఇదే పరిస్థితిలో ఉంటూ ఏమాత్రం నాలుగు చినుకులు పడినా రికార్డులు తడిసే పరిస్థితి నెలకొనగా సబ్‌ట్రెజరీ కార్యాలయం మాత్రం నూతనభవనంలోకి మారింది. తహశిల్దారు కార్యాలయానికి వర్షం చినుకులు లోపల పడకుండేలా కొంతలోకొంత జాగ్రత్తగా పాలిథిన్ పట్టలతో కప్పి ఉంచారు. కానీ గాలికి ఆపట్టలు కూడా జారిపోయాయి.గతంలో అక్కడక్కడా తాటాకు గుడిసెల్లో నీరు పడకుండేలా ఇలాంటి పట్టలు కప్పుతుండేవారు. సాక్షాత్తు అత్యంత ప్రాధాన్యత కలిగిన, రికార్డులు అత్యంత విలువకలిగిని ఉన్నటువంటి ప్రభుత్వ మండల రెవిన్యూ కార్యాలయం ఈదుస్థితిలో ఉందంటే పాలకులు ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇదే ప్రాంగణంలో తహశిల్దారు కార్యాలయ, ఆర్డీవో, కార్యాలయాల భవననిర్మాణ పనులు ప్రారంభించి ఐదేళ్ళు అయినా ఇప్పటికీ పూర్తికాలేదు. ఒక ప్రభుత్వ కార్యాలయ భవనాలు అత్యంత ఇబ్బందికరంగా ఉండగా నూతన భవనాలకు నిధులిచ్చిన ప్రభుత్వాలు సకాలంలో పనులు పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకొనకపోతుండడం గమనార్హం. ఏళ్ళతరబడి పనులు జరుగుతూనే ఉన్నాయి. కార్యాలయాలు అరాకొరా వసతుల భవనాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. దపాకొక కారణాలు చెబుతున్నా నిధులు మంజూరు చేశాక నాలుగైదేళ్ళుగా పనులు పూర్తికాకున్నా ఉన్నతాధికారులు, పాలకులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని, అర్ధాంతరంగా పనులు నిలిచిపూఓయిన భవనాలు కూడా దెబ్బతినాల్సిందేనా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కోతుల బెడదకు నివారణ లేదు





### -జనాల అవస్థలు తొలగడం లేదు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో అక్కడక్కడా కోతులబెడద తీవ్రంగా ఉండగా జెఆర్‌పేట, కొలగానిసత్రం ప్రాంతాల్లో మరింతతీవ్రంగా ఉంటూ జనాలు ఆందోళనకు గురవుతున్నారు. ఈవిషయమై అరిచిగీపెడుతున్నా అధికారులు ఆలకించడం లేదు. పట్టణంలోకెల్లా అధికంగా ఈప్రాంతంలోనే కోతులు అధి4కంగా ఉంటూ నానా భీభత్సం సృష్టిస్తున్నా పాలకులు, అధికారులు చిన్నపాటిసమస్యలు భావిస్తున్నట్లుగా ఉంది. ఈప్రాంతంలో చింతచెట్లు అధికంగా ఉండడంతో కోతులు పెద్ద సంఖ్యలో ఆ చెట్లపై ఉంటున్నాయి. నిత్యం ఏమాత్రం భయం లేకుండా జనాలున్నా వారిమద్య నుండే పరుగులు తీస్తుండడం, ఇళ్ళలోకి దూరడం, తినుబండారాలు, పండ్లు, కూరగాయలు ఎత్తుకెళ్ళడంతోపాటు మిగతా వస్తువులను చిందరవందర చేస్తుంటాయి. ఈకోతులు ఇళ్ళలో వస్తువులు తదితరాలను తీసుకెళ్ళి నష్టపెడుతుండడంతోపాటు మిద్దెలపైకెక్కి డిష్, టెలిఫోన్‌వైర్లు తెంచివేస్తూ తీవ్ర నష్టం కల్గిస్తున్నాయి. చిన్నారులు మరింతగా భయపడుతుంటారు. మహిళలు కూడా కోతులు ఇళ్ళలోకి దూరిన సమయంలో భయభ్రాంతులకు గురవుతుంటారు. ఈకోతులు పగలంతా నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. అధికారులేమో ఈపరిస్థితిని చిన్నవిషయంగా భావించి చర్యలు తీసుకోవడంలేదు. జనాలు మాత్రం ప్రతినిత్యం ఏదో ఒకదాన్ని నష్టపోతుండడంతోపాటు ఆదమరిస్తే పైకిదుముకుతాయన్న భయాందోళనతో కాలం గడుపుతున్నారు. వెంటనే ఈకోతుల బెడద తప్పించాలని ఈప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గం

### అపురూప చిత్రాలు...

### అరుదైన ఘట్టాలు







**అనంతసాగరం (మేజర్ న్యూస్)** జిల్లా వరప్రసాదిని, అంతర్రాష్ట్ర బహుళ ప్రయోజన కారి సోమశిల జలాశయ నిర్మాణం.ఓ భారీ కొండను తొలిచి, అప్పుడు ఉన్న అతి తక్కువ సాంకేతిక నైపుణ్యాన్ని వ్యవస్థను వాడి ప్రాజెక్టు కు ఓ రూపాన్ని ఇచ్చారు.ఎందరో ఇంజనీరింగ్ నిపుణుల మేధోసంపత్తికి, నిర్మాణ కార్మికుల నిర్విరామ శ్రమకు ప్రతిఫలమే నేడు 78 టీఎంసీల సామర్ధ్యం కలిగిన జలాశయం. 1973లో పార్లమెంటులో ఆమోదం పొంది 1976 నుంచి పనులు ప్రారంభం అయ్యాయి. తొలినాళ్ళలో కేవలం 19 కోట్ల నిర్మాణ వ్యయం ప్రతిపాదనగా 20 టీఎంసీల నీటి నిల్వ స్థాయి నుంచి నేడు 78 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి ఎదిగింది. ఇప్పటివరకు జలాశయానికి అన్ని రకాల అభివృద్ధి వ్యయ్యాన్ని గమనిస్తే 1600 కోట్ల రూపాయల పై మాటే అంటే ఆశ్చర్యం కలగక తప్పదు. నాటి నిర్మాణ రీతి అపురూప దృశ్యాలు అబ్బురపుస్తాయి

### ఆత్మకూరునుండి అరుణాచలంకు ప్రత్యేక బస్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరునుండి ఈనెల22వతేదీ ఉదయం 7గంటలకు అరుణాచలంకు ఒక ప్రత్యేక బస్‌ను ఏర్పాటుచేశామని స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ కరిమున్నీసాబేగమ్ తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని, రాను,పోను బస్‌చార్జీ 1400రూపాయలని ఆమె తెలిపారు. ఈ బస్సులో వెళ్ళే ప్రయాణీకులు కాణిపాకం, సిరిపురంగోల్డెన్‌టెంపుల్, అరుణాచలం, గిరిప్రదర్శనం, దర్శనం ఉంటుందని కరిమున్నీసాబేగమ్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆత్మకూరు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి సమాచారం కోసం డిఎం 9959225645, సిఐ 9966009395, కండక్టర్ డి.వి.సుబ్బయ్య 8555929504లను సంప్రతించాలని ఆమె పేర్కొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## పెళ్లికి నిరాకరించడంతో యువతి పై కత్తితో దాడి



**వింజమూరు మేజర్ న్యూస్** పెళ్లికి నిరాకరించడంతో యువతిపై కత్తితో దాడి చేసిన సంఘటన వింజమూరు పట్టణంలోని వైశ్య బజార్ నందు శుక్రవారం చోటుచేసుకుంది . కలిగిరి సీఐ ఫిరోజ్ తెలిపిన వివరాలు మేరకు సంక్రాంతి పూజిత, వంటేరు నాగరాజు నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారని అయితే నాగరాజుకి ఎలాంటి ఉద్యోగం గానీ లేకపోవడం ఏ పని చేయకుండా ఉండడం జీవితానికి సంపాదన లేకుండా ఉండడంతో పూజిత కుటుంబ సభ్యులు , పూజిత పెళ్ళికి నిరాకరించారు. దీంతో వారిని అంతం చేయాలని నాగరాజు ఉదయం ఎనిమిది గంటల సమయంలో వైశ్య బజార్లో ఉన్న పూజిత నివాసములో ఆమెపైన దాడి చేయగా అడ్డు వచ్చిన ఆమె తల్లి పైన కొబ్బరి బొండాలు నరికే కత్తితో దాడి చేయగా వారికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వారిని వింజమూరులోని స్థానిక వెంగమాంబ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స అందజేశారు తదుపరి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించినట్లు. దాడి చేసిన నాగరాజు పై 307 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నివాసాల మధ్య ఇటువంటి సంఘటన చోటు చేసుకున్న తమకు సమాచారం ఆలస్యంగా వచ్చిందని స్థానికులే ప్రతిఘటించి ఉంటే నిందితుడు ఇక్కడే దొరికేవాడని ఆయన తెలిపారు, వీలైనంత త్వరలో నిందితుడిని పట్టుకుంటామని ఆయన తెలిపారు.

## శ్రీ కోదండ రామస్వామి

## తిరుణాల వేడుకలు ప్రారంభం



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం రావిపాడు గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి తిరుణాల మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి ఆలయ ధర్మకర్త దంతులూరు వెంకటేశ్వరరావు దంపతులు అంకురార్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు వేడుకల్లో భాగంగా శనివారం స్వామివారు గరుడ వాహనంపై ఊరేగుతారు ఆదివారం శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని చేరి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ కార్యక్రమంలో దంతులూరి కృష్ణయ్య రమణారావు వెంకటేష్ ప్రసాద్ శీను తదితరులు ఉన్నారు

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజల సేవే పరమావధి

## సర్పంచ్ చిలకల కాజారెడ్డి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం నంది గుంట గ్రామ సర్పంచిగా ఎన్నికైన నాటినుండి గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజల సర్వే పరమావధిగా భావించి నిరంతరం పనిచేశాను గ్రామం అభివృద్ధి చెందితేనే ప్రజల క్షేమంగా ఉంటారనే భావంతో వారి సేవలోనే తరించాలని లక్ష్యంతో ఇప్పటివరకు పనిచేస్తున్నానని భవిష్యత్తులో కూడా అదే విధంగా ఉంటారని ఆయన తెలిపారు

**2019లో సర్పంచ్ గా ప్రమాణం**

2019 వ సంవత్సరం నందిగుంట గ్రామ సర్పంచ్ గా ప్రమాణం చేశారని నాటినుండి గ్రామాభిపైనే దృష్టి సారించి పలు కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు గ్రామంలో ఇటీవల గడపగడపకు కార్యక్రమం సందర్భంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు అదేవిధంగా ప్రజలకు అవసరమైన పైపులైన్లు మరమ్మత్తుల గురికాగా వాటిని సరిచేసి నేటి సరఫరా సక్రమంగా ఉండేలా చేశారు అదేవిధంగా రాత్రి సమయాలలో అవసరమయ్యే వీధి దీపాల ఏర్పాట్లు చేశారు ప్రజలకు అవసరమైన చిన్నచిన్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూస్తూ పంచాయతీ పాలన సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు జగనన్న లేఔట్లలో బోరు మరియు మోటర్ ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణాలకు వీరు కల్పించారు అలాగే గ్రామంలో అవసరమైన చోట మూడు బోర్లు మోటార్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చేశారు అలాగే జలజీవన్ మిషన్ ద్వారా సుమారు 22 లక్షల రూపాయలతో పైపులను ఏర్పాటు చేశారు ప్రజలకు శుద్ధి నీరు తాగేందుకు వీలుగా ఈ అవకాశాన్ని కల్పించారు అదేవిధంగా సుమారు పది లక్షల రూపాయలు వేయడంతో సిమెంట్ రోడ్లను నిర్మాణం చేశారు

గ్రామంలో ప్రజలు అనారోగ్యం పాడిన పడకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్నారు గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని భావనతో ఈ పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా పంచాయతీ పరిధిలో అవసరమైన చిన్న చిన్న పనులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు

**ఇంకా చేయాల్సిన పనులు**









గ్రామంలో చేయాల్సిన పనులు ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి గ్రామంలో గ్రావెల్ రోడ్ల ఏర్పాటు అదేవిధంగా సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయాల్సి ఉంది రెండు చోట్ల గ్రావెల్ రోడ్లు నాలుగు చోట్ల సిమెంట్ రోడ్లు వేయాల్సిన అవసరం ఉంది అదేవిధంగా గ్రామానికి ముఖ్యంగా డ్రైనేజీ ఏర్పాటు చేయాల్సి ఉందని దానిని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు

**కార్యదర్శి సహకారంతో అన్ని పనులు**

పంచాయతీ కార్యదర్శి సహకారంతో గ్రామానికి అవసరమైన అన్ని పనులను నిర్వహిస్తాను నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రభుత్వ సహకారంతో పంచాయతీకి వచ్చే నిధులను పూర్తిగా సద్వినియోగపరచి పంచాయతీ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ఉపయోగిస్తాను. ప్రతి పైసా పంచాయితీ కి ఉపయోగించి ప్రజలకు సౌకర్యమైన పాలన అందిస్తాను.

# మళ్లీ రానున్నది జగనన్న సంక్షేమ ప్రభుత్వమే

## వైసీపీ యువనేత గుర్రం ధనుష్

**జలదంకి, మేజర్ న్యూస్ :-**జూన్ 4. వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ రానున్నది వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా సంక్షేమ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని జలదంకి మండల వైసిపి యువనేత గుర్రం ధనుష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం గాణీయంగా పెరగడమే ఇందుకు తార్కాణమని పేర్కొన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వాలు చేయున విధంగా 2019 నుండి 2024 వరకు నవరత్నాలు పథకాలతో ముందుకు సాగారన్నారు. గ్రామ సచివాలయాలు వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పథకాలకు ఫలాలను అవినీతికి తావు లేకుండా ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు చేరువ చేసిన అరుదైన ఘనతను వైసిపి ప్రభుత్వం సొంత్వన చేసుకుందన్నారు. కనుక ప్రజలందరూ ఒక సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టారని భావిస్తున్నామని వైఎస్ఆర్సిపి యువనేత గుర్రం ధనుష్ చౌదరి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 4వ తేదీన వెలువడనున్న ఎన్నికల ఫలితాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 135 అసెంబ్లీ స్థానాలతో పాటు 22 ఎంపీ స్థానాలు గెలుస్తుందని తెలిపారు.



# ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా




## ఎన్డీఏ కూటమి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్

**జలదంకి,మేజర్ న్యూస్ :-** ఉదయ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఉదయగిరి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థిగా సురేష్ తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకా పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూ లైన్ లో బార్లు తీరి ఎంతో సమయం వేచి ఉండి ఓటు వేసిన అక్క చెల్లెమ్మలకు,అన్నదమ్ములకు, అవ్వ,తాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయగిరి అభివృద్ధి చెందాలి అరాచక పాలన పోవాలి అనే ఒకే లక్ష్యంతో నా మీద నమ్మకం తో ఎన్డీఏ కూటమి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన కూటమి నాయకులకు వారి మార్గదర్శకంలో నడిచి విజయానికి చేరువ చేసిన కార్యకర్తలకు,అభిమానులకు, ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. మీ అందరి సహకారంతో ఉదయగిరి అభివృద్ధి కృషి చేస్తానని ఉదయగిరి అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. మెట్ట ప్రాంతమయినా ఉదయగిరి నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు.

# కావలి నియోజకవర్గం

### భారీ మెజార్టీతో గెలవబోతున్న కావ్య కు ఆర్యవైశ్యులు అభినందనలు



కావలి మేజర్ న్యూస్: కావలి నియోజక వర్గ ఎన్డీఏ కుటమి అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని, కావలి ఆర్యవైశ్య లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్యవైశ్యులు కావలి ముసునూరు లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావ్య కృష్ణారెడ్డిని శు క్రవారం కలిసి సెలవా కప్పి పూల బొకేతో వారు అభినందనలు తెలిపారు. జూన్ 4వ తేదీన రానున్న ఫలితాలలో భారీ మెజార్టీ రావడం తథ్యమని నాయకులు కార్యకర్తలు ఆ దిశగా గా కృషి చేయడం ఓట్లు వేయించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నా కొరకు కష్టపడి పనిచేసిన కావలి నియోజకవర్గం ప్రతి కార్యకర్తకి మరియు ఆర్యవైశ్యులకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనకు హాజరైన కావ్య.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ లో శుక్రవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య నివాసం సమయపంలో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ శానంహరి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య టిడిపి నాయకులు రాంప్రసాద్ మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు నెల్లూరు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ .సోమశేఖర్ రెడ్డి

నెల్లూరు న్యూస్ మే 17:నెల్లూరు తదితర ప్రాంతాల్లో శనివారం నాడు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ .సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 33/11 ఆటోనగర్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి. వెంకటరెడ్డి నగర్ ఫీడర్ మరియు 33/11 ఏ.కె.నగర్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి. సింహపురి ఫీడర్ ల లందు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా న్యూ మిలటరీ కాలనీ,కేశవుల నగర్,జర్నలిస్టు కాలనీ,చైతన్య పూరి కాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.33/11 పదారుపల్లి సబ్ స్టేషన్ లోని 11 కె.వి. సుందరయ్య కాలనీ ఫీడర్ నందు కొత్త సి.టి.లు ఏర్పాటు కారణంగా పదారుపల్లి,సుందరయ్య కాలనీ,బాబు జగ్జీవన్ రాం కాలనీ,సప్తగిరి కాలనీ,సప్తగిరి లే ఔట్, రాజు కాంప్లెక్స్, జనశక్తి నగర్, కళ్యాణ్ నగర్, పాత వేదాయపాలెం తదితర ప్రాంతాలలో ఉదయం 8:00 నుండి ఉదయం 10:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది.33/11 రైతు బజార్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి. బొడిగాడి తోట ఫీడర్ కిసాన్ నగర్ సెక్షన్ పరిధిలో 11 కె.వి.కొత్త లైన్ ఏర్పాటు కారణంగా బొడిగాడి తోట,సత్యనారాయణ పురం, శ్రీనివాస నగర్, లక్ష్మీ పురం తదితర ప్రాంతాలలో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.

## జన విజ్ఞాన వేదిక విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం.







కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో శుక్రవారం రవి నర్సింగ్ హోమ్ నందు జనవిజ్ఞానిక వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ కమిటీ విస్తృతంగా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం బెజవాడ రవికుమార్, తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జన విజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగునే ఈ సంవత్సరం కూడా కావలి పట్టణ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు ఫలితాల్లో అత్యధిక ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహ బొమ్మతులను అందించేందుకు 19 ఆదివారం ఉదయం 9 గంటలకు రవి నర్సింగ్ హోమ్ నందు ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే 26 ఆదివారం ఉదయం 9 గంటలకు కావలి ఆర్టీసీ బస్టాండు వద్ద కావలి పట్టణ ప్రజలకు ఈ వేసవి సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చుటకు సహజ పాన్యమైన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని 28 మంగళవారం ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని బిపిఎస్ సెంటర్ వద్ద కూల్ డ్రింక్స్ వద్దు సహజ–పానీయాలు– ముద్దు అనే అంశంపై కావలి పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, దానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. పై మూడు విషయాలను కావలి జనవిజ్ఞాన వేదిక కమిటీ తీర్మానించిడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హరినాథ్, కోశాధికారి సుభారావమ్మ జెవివి జిల్లా కార్యదర్శులు పాపిశెట్టి జానకిరామ్ జి. కళ్యాణి వేములపాటి మాధవ ఉపాధ్యక్షులు కే. హరినారపురెడ్డి , కన్నయ్య, శివయ్య సంయుక్త కార్యదర్శి శారద, ఖాదరభాష కార్యవర్గ సభ్యులు ప్రసాదరావు, ఎం. మాలకొండరెడ్డి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల, దివ్యాంగుల ఫించన్‌లు బ్యాంక్‌లకు వేయవద్దు

### ఎలక్షన్‌కమీషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి అర్జీద్వారా వినతి

### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి



కావలి మేజర్ న్యూస్: వృద్ధులకు, దివ్యాంగుల పింఛన్లు బ్యాంక్‌లకు వేయవద్దు అని ఎలక్షన్‌కమీషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి అర్జీరూపంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో పోస్టులో వినతిపత్రం పంపించారు. ఈసందర్భంగా మండల అభివృద్ధి కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 1వ తేదీన వృద్ధులు, దివ్యాంగుల ఫించన్‌లు బ్యాంక్‌లకు వేసి సామాజిక ఫించన్ దారులను ఇబ్బంది పెట్టారని తెలిపారు. 75శాతం బ్యాంకేల నుండి ఫించన్ పొందలేదన్నారు. బ్యాంక్‌ల్లో ఫించన్ వేయడం వలన ఎప్పుడో 7సంవత్సరాల క్రితం అకౌంట్‌లు ఓపెన్ చేసి ట్రాన్సక్షన్స్ జరపకపోవడం వలన వృద్ధులు ఇబ్బందుల లకు గురయ్యారని తెలిపారు. ఫించన్ కోసం ఎండలో చిత్రహింసలకు గురయ్యారని తెలిపారు. బ్యాంక్‌లో సరైన అమౌంట్ లేదని, కేవైసీ చేయించాలని, ఆదార్, పాన్‌కార్డులు కావాలని అనేక ఇబ్బందులకు గురిచేసారని తెలిపారు. బ్యాంక్‌ల నియమాలు పాటించాలంటే ఒక్కరికి కూడా పింఛన్ అందదని తెలిపారు. నడి ఎండలో చిత్ర హింసలుపెట్టారని తెలిపారు. బ్యాంక్‌ల చుట్టూ తిరిగినా ఇప్పటి వరకు ఫించన్ ఇవ్వలేదన్నారు. చాలామంది కూడా మరణించారని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం ఎలక్షన్ కమీషన్ కి, ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని పోస్టు ద్వారా పంపించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో 1వ తేదీ ఇచ్చే సామాజిక ఫించన్‌లు బ్యాంక్‌ల ద్వారా వేయకుండా సచివాలయ ఉద్యోగస్తులు 12మంది ఉన్నారు కాబట్టి వారి ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు. బ్యాంక్‌ల్లో వేసిన నగదును ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. 1300కోట్ల రూపాయిలలో 800కోట్ల రూపాయిలు బ్యాంక్‌లు జమ చేసుకున్నాయి. బ్యాంక్‌లపై చర్యలు తీసుకోవాలని, వృద్ధాప్య ఫించన్‌లు గతంలో ఇచ్చిన విధంగానే సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ముక్కు మోహన్‌రావు, జెడ్డా వాసు, తిరుపతి, జాని బాషా పాల్గొన్నారు. ఈనెల 25వ తేదీన నుండి వృద్ధులకు మద్దతుగా ఆందోళన చేపడుతామని తెలిపారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తా

### విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

### జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్



నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్) పోలీస్ సిబ్బంది సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా భావించి పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది సంక్షేమానికి నిత్యం కృషి చేస్తామని, విధినిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. డిపిఓ పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు, సూచనలు చేశారు. గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రావల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఎస్పీ హాఫీజ్ ఇచ్చారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## నరుకూరులో జగనన్న ఆరోగ్య సురక్ష



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** నరుకూరు పంచాయతీ పరిధిలోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యల నిమిత్తం సుమారు 375 మంది రోగులు హాజరు కాగా సంబంధిత డాక్టర్లు వారిని పరీక్షించి ఉచిత వైద్య పరీక్షలు మందులు అందజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ద్వారా పేద ప్రజలందరకి వైద్య పరీక్షలు మందులు ఉచితంగా అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈవోపీఆర్డి నారాయణరెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు, ఎం ఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఎర్రబస్సు ఎరుగని గ్రామాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో బస్‌సౌకర్యం లేని గ్రామాలు అనేకంగా ఉన్నా , ఈవిషయం గురించి ఎన్నిదపాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఏమాత్రం ప్రయోజనం లేకపోయిందని, దాంతో ఆటోలమయమైందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రోడ్లు సక్రమంగా లేవని, ప్రయాణీకులు అధికంగా ఎక్కనందున గిట్టుబాటు కాకుండా నష్టం వస్తుందని తదితర కారణాలతో బస్సులను నడపడం లేదు. కొన్ని గ్రామాలకు నడుస్తున్న బస్సులను కూడా రద్దు చేశారు. ఆటోల్లో ప్రయాణం ప్రమాదకరమని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అత్యంత సురక్షితం అని రంకెలేసి చెబుతుండేవారు. ఆ మాట వాస్తవమే అయినా బస్సులను నడపనందున అనివార్యమై ప్రత్యామ్నాయంగా ఆటోలను జనాలు ఆశ్రయించాల్సిందేకదా అని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఆత్మకూరు మండలంలో యర్రబల్లి, ఆరవేడు, ఆరవేడుజంగాలపల్లి, బండారుపల్లి, వెన్నవాడ, అనంతరాయునిపేని, గంగినేనికొట్టాలు, కోటపాడు తదితర గ్రామాలకు బస్‌సౌకర్యం లేదు. కరోనా సమయంలో అసలు గ్రామాలకు బస్సులు నడిపే పరిస్థితి లేదు. కానీ మిగతా సమయాల్లో కూడా ఆయా గ్రామాలకు బస్‌సౌకర్యం కల్పించలేదు. ఏఎస్‌పేట మండలంలో కొత్తపల్లి, రంగన్నపాడు, అబ్బాసాహెబ్‌పేట, శ్రీకొలను, వేల్పులగుంట, కొండమీదకొండూరు., కుప్పురుపాడు, తిమ్మానాయుడుపల్లి, చౌటభీమవరం, కె.యడవల్లి తదితర గ్రామాలకు బస్‌సౌకర్యం కల్పించలేదు. అనంతసాగరం మండలం లక్కరాజుపల్లి, నల్లరాజుపాళెం, గార్లదిన్నెపాడు, మేకవారిపల్లి, అమానిచిరువెళ్ళ, బెడుసుపల్లి,పల్లిపాడు, వెంగంపల్లి, చాపురాళ్ళపల్లి, గుడిగుంట, యాకర్లపాడు, తదితర గ్రామాలకు బస్‌సౌకర్యం లేదు. అనాదిగా ప్రజాసంస్థ ఆర్టీసీ, ప్రజాసేవయే కర్తవ్యం, గ్రామాలకు సైతం బస్సులు నడుపుతామని చెబుతుండేవారు. కానీ క్రమీణా పెద్ద గ్రామాలకు, మంచి రూట్లలో కూడా ఆర్టీసీ బస్సులు నడుపకుండా తమది వ్యాపారసంస్థ, నష్టాలలో నడుపలేం, ఆటోలను గ్రామాలకు రాకుండా అడ్డుకొని అందరూ ఆర్టీసీ బస్కెక్కితే నడుపుతామంటూ కాలం గడుపుతుంటారు. ప్రజాప్రతినిధులకు మ్రాత్రం గ్రామాలకు రోడ్డు,రవాణా సౌకర్యం ఉందా లేదా అని పరిశీలించే పరిస్థితి కానరావడం లేదు. క్రమీణా అసలు గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు పూర్తిగా కనుమరుగై ఆటోలే అధికారికంగామారతాయా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# గెలుపు పై ధీమాగా ఉన్న నాయకులు





**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** మే 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరుకు చెందిన నాయకులు ఎవరికి వారు అభ్యర్థుల గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలకు సంబంధించి 86.86 % పోలింగ్ నమోదవగా అందులో పురుషులు 20046, స్త్రీలు 21544, ఇతరులు ముగ్గురు ఉన్నారు.అందులో పురుషులు 17780 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 18345 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతరులు ఇద్దరు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ క్రమంలోఅధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గం ఓ వైపు, టిడిపి కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వర్గం వైపు తమ అభ్యర్థుల గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరి అంచనాలు ఎలా ఉన్నా జూన్ 4వ తారీఖు ఫలితాలు వెల్లడయ్యేంతవరకు వేచి చూడాల్సిందే.

## వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడిపంటలు సాగుచేసుకోవాలి-వ్యవసాయాధికారి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సోమశిల ప్రాజెక్టులో సాగునీటి కొరత తీవ్రంగా ఉన్నందున రైతులు రెండవ పంటగా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు కోరారు. వర్షాలు లేక, సోమశిల ప్రాజెక్టులకు నీరుచేరక, బోర్లద్వారా వరిసాగుచేసినందున భూగర్భజలాలలమట్టం గణనీయంగా తగ్గి త్రాగునీటికి కూడా ఇబ్బందిపడే పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. ఒక్క ఎకరం వరిసాగుకు వినియోగించే సాగునీరు 5నుండి7ఎకరాల ఆరుతడిపంటల సాగుకు సరిపోతుందని, ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో వరినాటడం ద్వారా పంట ఎండిపోయే పరిస్థితి ఉటుందని, వివిద తెగుళ్ళు అధికంగా సోకుతాయని, దిగుబడి తగ్గుతుందని కిషోర్‌బాబు పేర్కొన్నారు. ఈనెలలో రైతులు ఆరుతడి పంటలైన వేరుశనగ, నువ్వు పంటలు సాగుచేసుకోవచ్చని, టిఏజి24, లేదా కదిరి లేపాక్షి1820 రకాల వేరుశనగ వేసుకోవచ్చాని, వైఎల్ఎం66 రకం నువ్వు సాగుచేసుకోవచ్చని కిషోర్‌బాబు తెలిపారు. వర్షాధారంగా మినుము, పెసర పంటలను సాగుచేసుకోవచ్చన్నారు. తెగులు తట్టుకునే ఐపిఎం2-14, ఎన్‌జిజి42, ఎల్‌జిజి574 పెసర రకాలు, టిబిజి104, పియు31,ఎల్‌బిజి752 మినుమురకాలు సాగుచేసుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే మొక్కజొన్న వర్షాధారంగా, జొన్న,సజ్జ పంటలు కూడా రైతులకు నికరాదాయాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. మొక్కజొన్న, జొన్న, సజ్జ పంటలకు అనేక ప్రవేటు హైబ్రీడ్‌లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిరొట్టగా జీలుగ, జనుము,పిల్లిపెసర విత్తనాలు 50శాతం సబ్సిడితో వచ్చేనెలనుండి రైతులకు అందించే వీలుందని కిషోర్‌బాబు తెలిపారు.

# ఎన్నికలఫిర్యాదులకు నూరు శాతం పరిష్కారం

**- మొత్తం అందిన ఫిర్యాదులు 5112**

**- పరిష్కరించినవి : 5110**

**- నిరంతరం పనిచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్**




**నెల్లూరు, మే 17 (మేజర్ న్యూస్)**2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అందిన వివిధ ఫిర్యాదులను నెల్లూరు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎన్నికల జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అధికారులు వేగంగా పరిష్కారించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారానికి ఏర్పాటు చేసిన వివిధ బృందాలు సమర్థవంతంగా పనిచేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేశాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఓటరు హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టం, సి-విజల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వెబ్ కంప్లయింట్స్ పరిష్కారానికి బృందాలను అధికారులు ఏర్పాటుచేశారు. ఎలక్షన్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పోలింగ్ రోజు వరకు ఓటరు హెల్ప్‌లైనుకు 1601 ఫిర్యాదులు, ఎన్‌జిఆర్‌ఎస్‌కు 1791, సివిజల్‌కు 907, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సెల్‌కు 433, సోషల్ మీడియాకు 3, ఇతర ఫిర్యాదులు 336, వెబ్ కంప్లయింట్స్ 41 వచ్చాయి. మొత్తం 5112 ఫిర్యాదులు, అన్ని ఫిర్యాదులను వివిధ బృందాల అధికారులు, సిబ్బంది త్వరితగతిన పరిష్కరించారు. మిగిలిన రెండు ఫిర్యాదులు కూడా పురోగతిలో ఉన్నాయి. సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించాల్సి వుండగా సరాసరి 34 నిమిషాల్లోనే పరిష్కరించడం సిబ్బంది పనితీరుకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత రిటర్నింగ్ అధికారులకు, పోలీసు అధికారులకు పంపించి పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు.

**కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిరంతరం పర్యవేక్షించిన కలెక్టర్**

భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించేందుకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ సమర్థవంతంగా పనిచేసింది. కమాండ్ కంట్రోలు సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ నిరంతరం పర్యవేక్షించారు. వివిధ బృందాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడానికి కమాండ్ కంట్రోలు సెంటర్ ప్రధాన భూమిక పోషించిందని చెప్పొచ్చు. ఎన్నికల ప్రక్రియలో పనిచేసిన ఎస్ఎస్‌టి, వీఎస్‌టి మొదల్కైన బృందాల వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు, చెక్‌పోస్టుల నిర్వహణ సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, ఎక్స్‌పెండిచర్ పరిశీలన, సోషల్ మీడియా ప్రకటనల పరిశీలన మొదల్కైన ఎన్నికల కార్యకలాపాల నిర్వహణను కమాండ్ కంట్రోలు సెంటర్ నుంచి సమర్థవంతంగా నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా విచ్చేసిన ఎన్నికల పరిశీలకులు కూడా కమాండ్ కంట్రోలు సెంటర్ పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. అబ్జర్వర్లకు ఈ కేంద్ర పనితీరు, ఫిర్యాదుల పరిష్కారం, మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుకు చేపట్టిన ప్రత్యేక చర్యలు, పోలింగ్ కేంద్రాల పరిశీలనకు ఏర్పాటుచేసిన వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియ మొదల్కైన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమష్టి కృషితో ఎన్నికలకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి జిల్లాలో ప్రవర్తనా నియమావళిని తూచ తప్పకుండా పాటించి, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు కృషి చేయడం అభినందనీయం.

## నరసింహుడికి చప్పర ఉత్సవం,ద్వజా రోహణము.



**నెల్లూరు కల్చరల్ న్యూస్ మే 17:**శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నాడు ఉదయం చప్పర ఉత్సవం గిరి ప్రదక్షిణ కార్యక్రమం ,ద్వజా రోహణ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులు ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య వైభవంగా జరిగాయి ,ఈ సంధర్బంగా సంతానం లేని మహిళలకు గరుడ ప్రసాదంను అందచేశారు ,ఉభయ కర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు ప్రత్తి రమేశ్ బాబు జ్ఞాపకార్థం వారి మనుమళ్లు సాయి హర్షిత రమేశ్ ,మితిల్ రమేశ్ ,కార్తీక్ వెంకట్ ,సోమిశెట్టి వెంకట సుబ్బయ్య వ్యవహరించగా అనంతరం సాయంత్రం శేష వాహనం పై స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు,శేష వాహనం ఉభయ కర్తలుగా దేవర పాళెం వాస్తవ్యులు వేమిరెడ్డి హంసకుమార్ రెడ్డి, లక్ష్మి కాంతమ్మ వ్యవహరించగా, పై పూజ కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ ,అర్చక సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. సరస్వతి నాట్య మండలి వారిచే చెంచు లక్ష్మి నాటకం , బాల త్రిపుర సుందరి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను అలరించాయి.

# అంబేద్కర్ అందరివాడు.



ఈ రోజు భారతదేశపు అణగారిన వర్గాల, ఆశాజ్యోతి, హక్కుల నేత, దేశపు మొట్టమొదటి న్యాయశాఖామంత్రి, రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్య భారతదేశం యొక్క దశ దిశ నిర్దేశించిన, భారతరత్న బోధిసత్వ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతిక నిష్క్రమణం చెందిన రోజు. అరవై ఐదేళ్ళు వివిధ రకాల వివక్షకు వ్యతిరేకంగా నిత్యపోరాటంలో గడిపి, బడుగుబలహీనుల, స్త్రీల హక్కులకోసం జీవితాన్ని ధారబోసిన నిత్య కృషీవలుడు, అలసి ఆఖరిశ్వాస వదిలి నేటితో అరవై నాలుగేళ్ళు. ఇన్నేళ్ళ భారతదేశం, ఇన్ని వైరుధ్యాలూ విభిన్నతలూ గల ఈ దేశంలో పేద ధనిక తేడాల్లేకుండా అందరికీ ఓటు హక్కును తేవడం దగ్గర్నుండి, చట్టం ముందు న్యాయం ముందు అందరూ సమానం అనే తిరుగులేని హక్కును ఈ దేశపౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మహామనీషిని, కేవలం దళితసమూహాల ప్రతినిధిగా కొందరు కుట్రపూరితంగా ప్రచారం చేశారుగానీ, నిజానికి ఆయన అందరివాడు, విశ్వమానవుడు. ఆయన ఆలోచనా విధానం గత కొన్నేళ్ళుగా విస్తృతంగా భారతదేశాన్ని ఆవరించడం నిజమే, కానీ, బ్రతికున్నరోజుల్లో సైతం "బడుగుబలహీన సమూహాలచేతగానీ, కులాల అంతరాలను మెచ్చని మేధోవర్గం చేతగానీ ఆయన మిక్కుటంగా ప్రేమింపబడ్డ వ్యక్తి" అంటారు ఆయన సన్నిహితులు. ఆయన సహాయకుడూ, అత్యంత సన్నిహితుడూ ఐన, నానక్ చంద్ రత్తూ రచించిన "రిమినిసెన్సెస్ అండ్ రిమెంబరెన్సెస్ ఆఫ్ డా. బీఆర్ అంబేద్కర్" అనే పుస్తకంలో ఆయన ఇలాంటి ఎన్నో వాస్తవాలు పొందుపర్చారు. బాబాసాహెబ్ మరణించినపుడు లక్షలాదిగా కన్నీళ్ళతో తరలివచ్చిన ప్రజలను ఆయన గుర్తుచేసుకొంటూ, "ఆయన్ని దళితజాతి మాత్రమే కాదు, భరతజాతి ముద్దుబిడ్డగా అభివర్ణిస్తారు. అందుకే ఎప్పటిలా కాకుండా ఈ వ్యాసంలో, బాబాసాహెబ్ ఒక నాయకుడిగా కాకుండా, ఒక వ్యక్తిగా, ఉద్వేగపూరితుడిగా, అందర్నీ ప్రేమించే సున్నిత స్వభావుడిగా, ప్రేమామయుడిగా ఎలా ఉండేవాడు, మరణానికి ముందు కొంతకాలంగా అస్వస్థుడిగా ఉన్న ఆయన, ఆఖరిగా ఏం మాట్లాడారు, తనప్రజలకు ఎలాంటి సందేశం ఇచ్చారు, ఆయన తీరని ఆశలు ఏమిటి తదితర విషయాల గురించి తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం.అందరికీ తెలిసిందే అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లాకి చెందిన మ్హౌ అనే కంటోన్మెంట్ ఏరియాలో, రాంజీ సక్పాల్, భీమాబాయి దంపతులకు పధ్నాలుగో సంతానంగా జన్మించారని. నిజానికి వారిది రత్నగిరి జిల్లా లోని దపోలి. ఈస్టిండియా కంపెనీ ఇండియాని పాలించడం మొదలుపెట్టిన దగ్గర్నుంచీ అంబేద్కర్ కుటుంబీకులు ఆర్మీలో పనిచేసారు. అంబేద్కర్ పుట్టేనాటికి అతడి తండ్రి ఆర్మీలో సుబేదార్ ర్యాంకులో సేవలందిస్తూ ఉన్నారు. పుట్టిన వారిలో ఏడుగురు అప్పటికే చనిపోగా, కనిష్టుడైన అంబేద్కర్ను "భీవా" అని ముద్దుగా పిల్చుకుంటూ, ఎంతో గారాబంగా పెంచారు ఇంటిల్లిపాదీ. బాల అంబేద్కర్ మొండివాడు, తాననుకున్నదే జరగాలనే గట్టిపట్టు పట్టేవాడిగా ఉండేవాడు, తోటిపిల్లలతో గొడవలకు కూడా దిగేవాడు. గెలిచి తీరాలన్న పట్టుదల అతడిలో చిన్నప్పటినుండీ కనిపించేది. చాలామంది అనుకుంటున్నట్టు, అంబేద్కర్ కుటుంబం పేదది కాదు, అంబేద్కర్ పుట్టిన కొద్దిరోజులకే రాంజీ సక్పాల్ రిటైర్ అవ్వడంతో, కుటుంబాన్ని దపోలిలో వదిలి, తాను గోరేగావ్ అనే ఊరిలో క్యాషియర్ పనిలో చేరారు. పుట్టిన కొద్దిరోజులకే తల్లిని పోగొట్టుకున్నాడు భీవా. ఆ తర్వాత అనతికాలానికే అతడి కుటుంబం దపోలి వదిలి సతారా చేరుకుంది. తల్లిలేక, అక్కలకు పెళ్ళిళ్ళైపోయి, ఉన్న అత్తకి ఆరోగ్యం బాలేని పరిస్తితుల్లో, వంట చేసుకోవడం, ఇంట్లో పనులు చేసుకోవడం కష్టంగా ఉండేదని ,అందుకే అన్నం మాంసం కలిపి ఎక్కువగా పులావ్ వండేసుకునే వారిమనీ, నెమరువేసుకుంటారు బాబాసాహెబ్ తన స్వీయకథలాంటి "వెయిటింగ్ ఫర్ ఎ విజా" పుస్తకంలో.అందరూ అనుకున్నట్లు, పుట్టింది మొదలు బాబాసహెబ్ అంటరానితనం అనుభవించలేదు. "మిలటరీ క్వార్టర్స్ లో, ఒక సుబేదార్ బిడ్డలుగా వారిపై ఎలాంటి వివక్షా వుండేది కాదనీ, సతారాకి వచ్చాక, ఒకసారి వేసవి సెలవులకి, మరో ఊరిలో పనిచేస్తున్న వాళ్ళ తండ్రిగారిని కలవడానికి పిల్లలందరూ బయల్దేరినపుడు జరిగిన సంఘటనలు తనకు అంటరానితనం ఎంతటి అమానుషమైన ఆచారమో తెలిసేలా చేసాయనీ, పసిపిల్లలైన తమకు రోజంతా పచ్చి మంచినీళ్ళు పుట్టకుండా చేసిన ఆ సంఘటన తన మనసులో తీవ్రంగా నాటుకుపోయిందనీ, "మనిషిని మనిషి తాకితే మైల పడడం ఎలా సాధ్యం?" అని తనని పదే పదే ప్రశ్నించే విదేశీయులకు, కుల వివక్షను అర్థం అయ్యేలా చెప్పడానికి తాను ఈ పుస్తకం రాయాల్సి వచ్చిందనీ" అంబేద్కర్ ఆ పుస్తకం మొదటి పేజీల్లో చెప్పారు. తన జీవితం నుండీ ,తాను సన్నిహితంగా చూసిన వారి జీవితాల నుండీ కులవివక్ష తీవ్రంగా బాధించిన సన్నివేశాలను వివరించడం ద్వారా, కుల వివక్ష యొక్క స్వరూపాన్ని తెలియజేయడానికి ప్రయత్నించారు అంబేద్కర్, మరి ఆ పుస్తకానికి "వెయిటింగ్ ఫర్ ఎ విజా" అని శీర్షిక పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ఆయనెక్కడా చెప్పినట్టు లేరు, ఈ పుస్తకం అసంపూర్తిగా ఉండగానే ఆయన మరణించారు.

ఈనాడు ప్రపంచం మొత్తం బాబాసహెబ్ ను ఒక మహామనీషిగా, అణచివేయబడ్డ జాతుల హక్కులకోసం జీవితాంతం శ్రమించిన కృషీవలుడిగా, ప్రపంచంలోనే గొప్ప మేధావిగా గుర్తించింది. ఆయనకున్నన్ని డిగ్రీలు కూడా మరింకెవ్వరికీ లేవని, మహొన్నత విద్యావేత్తగా, ప్రపంచమేధావిగా ఆయన్ని గౌరవిస్తోంది. భారతదేశం మొత్తంలోనే, విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్ లో డాక్టరేట్ అందుకున్న మొట్టమొదటి వ్యకి డా. బాబాసాహెబ్ అంబేద్కర్. ఇవన్నీ రోజూ మనం వింటూ ఉండే మాటలే అంబేద్కర్ గురించి. ఐతే, చదువు అంటే తెలియని సాంఘిక వెలివేతలో ఉన్న తమ సమూహాల నుండి, తమ బిడ్డను ఎలాగైనా విద్యావంతుడ్ని చేయాలనే పట్టుదల పట్టింది మాత్రం అంబేద్కర్ తండ్రి రాంజీ సక్పాల్. కొడుకులిద్దర్నీ స్కూల్లో వేయడమే కాకుండా, ఇద్దరి ఫీజులకీ తన పెన్షన్ సరిపోకపోవడంతో ఆ తర్వాత పెద్దకొడుకు బలరాంని కూడా చిన్న ఉద్యోగంలో చేర్పించి అంబేద్కర్ ని మాత్రం ఎల్ఫిన్స్టన్ హైస్కూల్లో, ఇంగ్లిష్ మీడియంలో జేర్పించాడు. అంటరానివాడు కావడం వల్ల ఎవ్వరూ అతడితో మాట్లాడకపోవడంతో, భీవా ఒక్కడే వెళ్ళి సమీపాన ఉన్న తోటల్లో గంటలు గంటలు చదువుకునేవాడట. అలాంటి సమయాల్లో స్థానిక విల్సన్ హైస్కూలు ప్రిన్సిపాల్, సామాజిక వేత్త ఐన కేలుస్కర్ గారు భీవాని చూసి, ఆపై అతడి ఉన్నత విద్యను అభ్యసించడంలో ఎంతో సహకరించడం జరిగింది. అలాగే మరో బ్రాహ్మణ టీచర్ కూడా చదువులో భీవా యొక్క సూక్ష్మగ్రాహ్యతను గమనించి, ఆ అబ్బాయి మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్ళే అవసరం లేకుండా భోజనం ఏర్పాటు చేసారు. భీమ్రావ్ రాంజీ అంబావడేకర్ ఐన తన పేరు, ఆ తదుపరి స్కూలు రికార్డుల్లో "అంబేద్కర్" గా నమోదవ్వడానికి కారణం ఉత్తమ బుద్ధిగల ఆ ఉపాధ్యాయుడే అన్నది గెయిల్ ఓంవిడ్త్ అనే అంతర్జాతీయ రచయిత్రి రాసిన "అంబేద్కర్: టువార్డ్స్ యాన్ ఎన్లైటెన్డ్ ఇండియా"అనే పుస్తకంలో ప్రస్తావించబడింది.తాను బియ్యే పాసవ్వాలని తన తండ్రి ఎంతో శ్రమించాడని అంబేద్కర్ చెప్పేవారు. తాను ప్రశాంతంగా చదువుకోవాలని తెల్లవారుఝామున రెండింటికే లేపేవారని, ఇంగ్లిష్, హిందీ అనర్గళంగా మాట్లాడగలిగే, రాయగలిగే తన తండ్రికి, తాను మామూలుగా కాకుండా డిస్టింక్షన్లో పాస్ కావాలని ఆశగా ఉండేదని, ఐతే తాను మొదట్లో తండ్రి ఆలోచనను పెద్దగా పట్టించుకోలేదనీ ,కానీ 1904 లో బొంబాయి వెళ్ళాక కావాల్సిన పుస్తకాలు లభ్యమౌతుండడంతో తనకూ చదువుపై మక్కువ కలిగిందనీ చెప్పేవారు బాబాసాహెబ్. కొడుకు బాగా చదవాలని ఒకటే వెన్నంటి ఉండి పోరుపెట్టేవారు రాంజీ. ప్రతిభావంతుడైన తన బిడ్డ అడిగిన పుస్తకం ఎంత ఖరీదైనాసరే, తన పెన్షన్ డబ్బులతో కొనేసేవారట సక్పాల్. తన వద్ద డబ్బు ఐపోయినపుడు, తన సోదరి వద్దకు వెళ్ళి ఆమె నగలు తాకట్టు పెట్టి, డబ్బు తెచ్చి పుస్తకాలు కొని, మళ్ళీ తన పెన్షన్ వచ్చాక ఆమె నగలు విడిపించేవారట. ఇవన్నీ తెలుసుకుంటున్నప్పుడు, ఈనాటి సమాజం ముఖ్యంగా దళిత సమాజం ఆయన జీవించిన విధానం చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందనిపిస్తుంది. పిల్లల్ని ప్రయోజకుల్ని చేయాలంటే చుట్టూ ఎలాంటి వాతావరణం సృష్టించాలి, అందుకు తల్లిదండ్రుల కృషి, శ్రమ ఏ స్థాయిలో ఉండాలీ అనేది అంబేద్కర్ తండ్రిగారిని చూస్తే అర్థం ఔతుంది.ఈ విషయాలన్నీ పంతొమ్మిదో శతాబ్దం మొదట్లో, అంబేద్కర్ టీనేజర్ గా ఉన్నప్పటి సంఘటనలు. మరి వందేళ్ళ తర్వాత కూడా మెజారిటీ దళిత సమాజం అంతటి విద్యను సాధించిందా అంటే, సమాధానం వెంటనే చెప్పలేం. తల్లిలేని పిల్లవాడు,ఇంట్లో మంచీ చెడ్డా చూసుకునే ఎవ్వరూ లేనివాడు, తండ్రి యొక్క పట్టుదలను అర్థం చేసుకొని రేయింబవళ్ళు చదవడం, ఆ తండ్రి, తలను తాకట్టు పెట్టైనా బిడ్డకు కావాల్సిన పుస్తకాలనూ ఫీజునూ సమకూర్చడం..ఒక సామాన్య వ్యక్తి యొక్క అసామాన్య విజయాలను మనం ఈరోజు వేనోళ్ళ కొనియాడుతున్నాం కానీ, ఆ విజయాల వెనుక ఉన్న కఠోర పరిశ్రమని మనలో ఎవరమైనా పరిశీలించామా? ఆయన్ని ఒక సమూహానికే పరిమితం చేసి,సమానత్వ సమాజంకోసం, ఆయన అవిశ్రాంతంగా సలిపిన శ్రమను ప్రజలకు తెలియజేయకుండా, పాఠ్యపుస్తకాల్లో ప్రచురించకుండా ఆయన్ని ఏడాదికి రెండుసార్లు పొగిడేసి చేతులు దులుపుకోవడం సమంజసమా? ఆయన విగ్రహాలని తమ మొగసాలల్లో ఒక ఆలంబనగా ప్రతిష్ఠించుకునే సమూహాలకు, కుల వివక్ష అనే క్యాన్సర్ ని నిరోధించడానికి ఆయన ఎంతగా తనను తను ఉపేక్షించుకొని, చట్టాలనన్నింటినీ ఔపోసన పట్టాడో అర్థం చేసుకున్నాయా? ఇప్పటికైనా ఆయన్ని ప్రేమించే సమాజం, ఆయన పట్టుదలని స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయన్ని దేవుడిగా కొలవడం కంటే ఆయనలాంటి మేధోసంపదని వారసత్వంగా గ్రహించడానికి అణగారిన వర్గాలు శ్రమించాలి. ఆర్థికంగా ఎదిగిన దళితులు అంబేద్కర్ నిర్దేశించిన "పే బ్యాక్ టు ద సొసైటీ"ని సీరియస్ గా అమలుచేయాలి.

"మరణానికి కొన్నేళ్ళ ముందునుండీ బాబాసాహెబ్ ఆరోగ్యం బావుండేది కాదు. హిందూకోడ్ బిల్లు, రాజ్యాంగ రచన..వీటిల్లో,ఆయన ఇతర పుస్తకాల రచనల్లో అవిశ్రాంతంగా పనిచేస్తున్నపుడే ఆయనకు అపెండిసైటిస్, హైబీపీ, కీళ్లనొప్పులు ఉండేవి. ఆపై ఆయనకు చక్కెర వ్యాధికూడా సోకింది. తాను స్థాపించిన "రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా" పార్టీని నడుపుతారని, ఆయన ఆశయాల రథాన్ని ముందుకు తీసుకెళ్తారని నమ్మిన వారు అధికారంకోసం ఆయనకు ద్రోహం చేయడం ఆయన్ని కుదిపేసింది. తాను నమ్మిన తనవారే మోసం చేయడంతో ఆయన ఆరోగ్యం క్షీణించసాగింది. మందులు పనిచేయడం మానేసాయి. 1955 జనవరి నుండీ ఆయనలో మార్పు కొట్టొచ్చినట్టు కానరాసాగింది.

## సీమ చింత కాయ - వాటి ప్రయోజనాలు



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**సీమ చింత (గుబ్బ కాయలు) లేదా పిథెసెల్లోబియం డుల్సే Pithecellobium dulce(శాస్త్రీయ నామం) లేదా కికార్ (రాజస్థాన్లో పిలుస్తారు) అనేది మైమోజేసీ ( Mimosaceae) కుటుంబానికి చెందిన చెట్టు. దీని ఫలములు చూడుటకు చింతకాయలవలె ఉంటాయి. ఇది ఇంగ్లీషు వారి నుండి దిగుబడి అయినదిగా భావిస్తుండుట వలన దీనిని సీమచింతగా వ్యవహరిస్తారు. దీని కాయలు నల్లని రంగుకల గింజలు కలిగి ఉంటాయి.. నల్లని గింజల చుట్టూ ఉండే తెల్లని తియ్యటి పప్పు ( Sweet Aril) ను అందరూ ఇష్టంగా తింటారు.

ఆంగ్లంలో ఈ ముళ్ళ చెట్టునT Madras Thorn అంటారు. దీనిని మనిలా టామరిండ్ ( మనిలా చింత - Manila Tamarind అని కూడా అందురు.ఇది పసిఫిక్ తీరానికి చెందినది మరియు ఈ మొక్క జన్మస్థలం అమెరికా. ఇది మెక్సికో, మధ్య అమెరికా మరియు ఉత్తర దక్షిణ అమెరికా ప్రక్కనే ఉన్న ఎత్తైన ప్రాంతాలు, కరేబియన్, ఫ్లోరిడా, గువామ్, ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, థాయిలాండ్ మరియు ఫిలిప్పీన్స్లలో విస్తృతంగా లబిస్తుంది.

హిందీలో సీమ చింతను విలాయతీ ఇమ్లీ ( విదేశీ చింత) అనీ, విలాయతీ బబూల్ ( విదేశీ తుమ్మ) అని అందురు. జిలేబీ చుట్టలలాగా ఉండే సీమ తుమ్మ కాయల్ని హిందీలో జంగ్లీ జలేబీ ( Janglee Jalebi) అని కూడా అంటారు. మరాఠీ భాషలోనూ ఈ చెట్టును విలాయతీ చించ్ (విదేశీ చింత)అందురు.. మన గ్రామీణులు కొందరు ఈ సీమతుమ్మ కాయల్ని సీతమ్మ కాయలు అంటున్నారు. పాకిస్తాన్లో దీనిని 'జంగిల్ జలేబీ' అని పిలుస్తారు. కువైట్లో, దీనిని "షోకాట్ మద్రాస్". అందురు. సీమ, విలాయతీ శబ్దాలు ఈ చెట్లు మన దేశానికి బయట నుంచి వచ్చినవేనని తెలుపుతున్నాయి.కొందరు ఈ కాయలను, వాటిలోని తెల్లని పప్పును కూర వండుకుంటారు. ఈ కాయలను పశువుల మేతగానూ వినియోగిస్తారు. విత్తన పాడ్స్ లో తీపి మరియు పుల్లని గుజ్జు ఉంటుంది, దీనిని మెక్సికో, పాకిస్తాన్ మరియు భారతదేశంలో పచ్చిగా తింటారు. కొన్ని చోట్ల వివిధ మాంసం వంటకాలకు తోడుగా మరియు చక్కెర మరియు నీటితో ('అగువా డి గుమాచిల్') పానీయాలకు బేస్ గా ఉపయోగిస్తారు. నల్లని మెరిసే గింజలపైన ఉండే తెల్లని తియ్యటి పప్పు ( Sweet Aril ఒకోసారి పండి ఎర్రగా కూడా అవుతుంది. ఈ పప్పు తో మెక్సికో లో లెమొనేడ్ () వంటి షర్బత్ తయారు చేస్తారు.సీమ **చింత కాయ%– ప్రయోజనాలు:**

- సీమ చింత గింజల నుంచి తీసే నూనె వంటనూనెగా ప్రసిద్ధి పొందింది. ఈ నూనెను సబ్బుల తయారీలో కూడా వినియోగిస్తారు.
- విత్తనాలను ప్రాసెస్ చేసినప్పుడు ఆకుపచ్చ నూనె వస్తుంది.
- ఇది శుద్ధి చేసినప్పుడు తినదగిన కొవ్వు ఆమ్లాలను కలిగి ఉండును.
- సీమ చింత గింజలు గానుగ ఆడిస్తే లభించే చెక్క ( %ాఅశ్రీ ఋఎవ%) లో 29.7 శాతం మాంసకృత్తులు ఉన్న కారణంగా ఈ చెక్క పశువుల దాణాగా శ్రేష్ఠం.
- సీమ చింత విత్తనాలలో 30 –67.11% వరకు ప్రోటీన్ ఉంది.
- ఈ చెట్టు కాండంపై ఉండే బెరడులో టానిన్లు అధికంగా ఉండే కారణంగా తోళ్ళు ఊనడం (Tanning) లో ఈ బెరడును వినియోగిస్తారు.